
ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి కరీంనగర్ జిల్లా
శనివారం, 16 మే 2026
పేజీలు 10:



## కేంద్ర మంత్రి బండి సంజయ్ తల్లికి గుండెపోటు

### గచ్చిబౌలి మెడికవర్ ఆస్పత్రికి తరలింపు

కరీంనగర్ మే 15 విజన్ ఆంధ్ర



కేంద్ర మంత్రి బండి సంజయ్ తల్లి శకుంతల కు గుండెపోటు వచ్చింది. శుక్రవారం సాయంత్రం ఆమె ఒక్కసారిగా అస్వస్థతకు గురి కావడంతో హుటాహుటిన గచ్చిబౌలిలోని మెడికవర్ ఆస్పత్రికి తరలించారు బండి సంజయ్ కుటుంబ సభ్యులు. ప్రస్తుతం ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్న ఆమె గుండెకు స్టంట్స్ వేసి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. తల్లి ఆరోగ్య పరిస్థితిపై బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్నారు. మాతృమూర్తి ఆరోగ్య పరిస్థితిపై కేంద్ర మంత్రి బండి సంజయ్. ఆరా తీశారు

## బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

సీఐ నీలం రవి



మల్యాల, మే 15 (విజన్ ఆంధ్ర): రాబోయే బక్రీద్ పండుగను మండల ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో, మతసామరస్యంతో జరుపుకోవాలని మల్యాల సీఐ నీలం రవి సూచించారు. శుక్రవారం మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ నీలం రవి మాట్లాడుతూ.. బక్రీద్ పండుగను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని కోరారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన పుకార్లను నమ్మవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడకూడదని హెచ్చరించారు. పండుగ నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ముస్లిం సోదరులకు పోలీసులు ఎల్లప్పుడూ సహకరిస్తారని, పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, మత పెద్దలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు కలుగొద్దు

### కలెక్టర్ చిత్రామిశ్రా ఆదేశాలు జారీ

3 లో



2 లో

### జిల్లాలో వేగంగా కొనసాగుతున్న

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ



## గ్రంథాలయాలు విజ్ఞాన గనులు

ఎంఈఓ జయసింహారావు

మల్యాల, మే 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్యాల మండల కేంద్రంలోని గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, అవి సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాధికారి (ఎంఈఓ) జయసింహారావు అన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో 'గ్రంథాలయ దినోత్సవం' ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారా మనిషికి అపారమైన జ్ఞానం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా నేటి యువత, విద్యార్థులు సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. నిరంతర పఠనం వల్ల మేధోశక్తి పెరుగుతుందని, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి జ్ఞానం పునాది అని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్, గాండ్ల వేణు, ఇట్టే వెంకటరమణ, గ్రంథాలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు



## సమ్మర్ క్యాంప్, లైబ్రరీ డే

### కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్.ఇ.ఓ యాల్లా మధుసూదన్ రెడ్డి

వేములవాడ మే 15 (విజన్ ఆంధ్ర )

వెంకట్రావుపేట గ్రామంలోని జడ్పీఎస్ఎస్ లో సమ్మర్ క్యాంప్, లైబ్రరీ డే కార్యక్రమాలను ఎమ్.ఇ.ఓ యాల్లా మధుసూదన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాన్స్, కాలిగ్రఫీ, క్రీడలు తదితర కార్యక్రమాలను వీక్షించి, విద్యార్థుల ప్రతిభను అభినందించడం జరిగింది. సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, పఠనాసక్తి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని తెలుపుతూ... ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడిని, ఉపాధ్యాయులను, ఇన్‌స్ట్రక్టర్లను అభినందించడం జరిగింది

---------------

## ఎన్‌టీపీసీలో హెచ్‌ఆర్ కార్యక్రమాల సమీక్ష



- జీఈఎం బాలికల ప్రతిభకు ప్రశంసలు
- ఉద్యోగులతో ముఖాముఖి సమావేశం
- పర్యావరణ పరిరక్షణకు మొక్కల నాటకం
- పజాకేంద్రిత అభివృద్ధిపై ఎన్‌టీపీసీ దృష్టి

రామగుండం, మే 15 (విజన్ ఆంధ్ర) :

ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ సంస్థను శుక్రవారం సీజీఎం(హెచ్‌ఆర్), రీజినల్ హెడ్ ఆఫ్ హెచ్‌ఆర్ (నార్తర్న్, సదర్న్ రీజన్) ఎస్.ఎన్. పానిగ్రహి సందర్శించి పలు హెచ్‌ఆర్, ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. ఆయన పర్యటనలో భాగంగా అనంత్ శక్తి వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ఎన్‌టీపీసీ కట్టుబాటును చాటిచెప్పారు. అనంతరం గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్) కార్యక్రమాన్ని సందర్శించి బాలికల సాధికారత కోసం చేపడుతున్న చర్యలను అభినందించారు. ఈ సందర్భంగా ఈడీ (ఆర్ అండ్ టీ), హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్ చందన్ కుమార్ సమంతాతో కలిసి హెచ్‌ఆర్, పరిపాలనా అంశాలపై చర్చలు నిర్వహించారు. రామగుండం కంట్రోల్ రూమ్‌లో నూతన వెండింగ్ మెషీన్‌ను ప్రారంభించారు. అలాగే హెచ్‌ఆర్ అధికారులు, యువ ఎగ్జిక్యూటివ్‌లు, బీఎంఎస్, ఐఎన్‌టీయూసీ యూనియన్లు, నియర్ అసోసియేషన్, ఎస్సీ-ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై వారి సేవలను కొనియాడారు. ఉద్యోగుల్లో జట్టు భావన, పరస్పర సహకారం మరింత పెరగాలని సూచించారు. పర్యటన ముగింపులో జీఈఎం విద్యార్థినులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని వారి ప్రతిభను అభినందించారు. ప్రజాకేంద్రిత అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, సామాజిక బాధ్యతల అమలులో ఎన్‌టీపీసీ రామగుండం ముందంజలో ఉందని ఈ పర్యటన మరోసారి స్పష్టం చేసింది.

---------------

## జిల్లాలో వేగంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- లారీలు, ట్రాక్టర్లు, వ్యాన్ల ద్వారా ధాన్యం తరలింపుకు అనుమతి
- చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల బ్యూరో, మే 15 (విజన్ ఆంధ్ర):

సిరిసిల్ల అపెరల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ గోదాముల్లో ధాన్యం దిగుమతి ప్రక్రియను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి షెడ్లలో జరుగుతున్న ధాన్యం అన్‌లోడింగ్ పనులను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం రవాణా కోసం ఈసారి లారీలు, ట్రాక్టర్లు, వ్యాన్ల వినియోగానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. సిరిసిల్ల అపెరల్ పార్క్‌లోని షెడ్లను తాత్కాలిక గోదాములుగా వినియోగిస్తూ ధాన్యం దిగుమతి వేగంగా జరుగుతోందన్నారు.హమాలీల ద్వారా నిరంతరంగా ధాన్యం అన్‌లోడింగ్ జరుగుతోందని, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు భోజనం, వసతి, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి కొనుగోలు ప్రక్రియ మరింత వేగంగా కొనసాగుతోందని రైతులు గమనించాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మల్యాల, మే 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):

అధికారులు నిర్లక్ష్యం వీడి త్వరితగతిన వరి, మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని సర్వపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్రాల్లో ధాన్యం తూకం వేయకుండా ఎక్కడికక్కడ కుప్పలు అలాగే పేరుకుపోవడంపై, రైతుల ఇబ్బందులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో అన్నదాతలకు అరిగోస తప్పడం లేదని మండిపడ్డారు. ఇది రైతు క్షేమం కోరే ప్రభుత్వం కాదు.. రాక్షస ప్రభుత్వమని ధ్వజమెత్తారు. “క్వింటాలుకు ఒక్క కిలోకి మించి కటింగ్ చేస్తే పీడీ యాక్ట్ పెడతాం” అని ప్రగల్భాలు పలికిన స్థానిక ఎమ్మెల్యే మాటలు ఏమయ్యాయని రవిశంకర్ ప్రశ్నించారు. ప్రస్తుతం ఐకేపీ కేంద్రాల్లో క్వింటాలుకు ఏకంగా 7 నుండి 8 కిలోల ధాన్యం కటింగ్ చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని, మరి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఇక్కడి ఎమ్మెల్యేపై ఎందుకు పీడీ యాక్ట్ పెట్టకూడదని నిలదీశారు. లారీ డ్రైవర్లకు బస్తాకు రూపాయి చొప్పున ఇవ్వాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త దోపిడీ సంప్రదాయానికి నాంది పలికిందని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ హయాంలో మే 5 నాటికే ధాన్యం కొనుగోళ్లు సంపూర్ణంగా పూర్తయ్యేవని, కేవలం వారం పది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో పైసా పడకుండా డబ్బులు జమ చేసేవాళ్లమని గుర్తుచేశారు. కానీ నేడు 40 రోజులుగా ధాన్యం కేంద్రాల్లో లారీలతోపాటు హమాలీల సమస్య వేధిస్తోందని, తూకం లేక హమాలీలకు పని దొరకడం లేదన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనకుండా రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో రైతాంగం తప్పకుండా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని సమస్యలను తక్షణమే పరిష్కరించి, కొనుగోళ్లు వేగవంతం చేయాలని సుంకె రవిశంకర్ అక్కడి నుంచే ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. రైతులను ఇంకా ఇబ్బందులకు గురిచేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

---------------

## వేములవాడలో శత సహస్ర

### మహా లింగాష్టక పారాయణం ఘనంగా నిర్వహణ

- మహాగణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్

వేములవాడ, మే 15 (విజన్ ఆంధ్ర)

వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన శత సహస్ర మహా లింగాష్టక పారాయణం, లక్ష మోదుకలతో కూడిన శ్రీ మహాగణపతి హోమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, నిర్వాహకులు విప్‌కు స్వాగతం పలికారు.భక్తులు భారీ



సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శనివారం, 16. 05. 2026



## బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన.

వేములవాడ మే 15 (విజన్ ఆంధ్ర )

వేములవాడ పట్టణంలోని బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతును రాజు చేద్దాం అని మాటల్లో చెప్పడమే తప్ప రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోవడం లేదని మండిపడ్డారు. మొన్నటి వరకు కూడా రైస్ మిల్లుల సందర్శన అని లారీలు రెడీ పెట్టినమని పేపర్ ప్రకటనలు ప్రెస్ ప్రకటనలు ఇచ్చిన అధికారులు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ వైపు గత 15 రోజుల నుంచి ఇక్కడ రైతులు వడ్లు ఆరబోసుకుంటూ ఎదురుచూస్తున్నది కనిపించట్లేదని అన్నారు. వెంటనే ఇక్కడ ఉన్న వడ్లకు సరిపడా లారీలను కూలీలను ఏర్పాటు చేసి లోడింగ్ చేపియాలని అన్నారు అలాగే ఒక్కొక్క రైస్ మిల్ వద్ద అన్ లోడింగ్ లో ఉన్న లారీలను అన్లోడ్ చేపించి రైతులకు మేలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు నాయకులు రేగుల శ్రీకాంత్ రేగుల మల్లికార్జున్ కట్కం శ్రీనివాస్ మాటాడుతూ ప్రభుత్వం వెంటనే లారీలను ఏర్పాటు చేసి కొనుకోలు చేయాలని ఫోటోలకు పోజులు ఇస్తూ జిల్లా వ్యాప్తంగా 234 ఐకెపి సెంటర్లు ప్రారంభించిన ఫోజులకు మాత్రమే అన్నట్లు ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ నాయకుల గుడిసె మనోజ్ఞ,న్నింటి హనుమన్లు,ఆకుల దాము, అన్నం నరసయ్యా ,రేనీ కింద అశోక్వా సం మల్లేశం,బుర్ర మనీష్ తదితరుల పాల్గొన్నారు.

-----------------

## చిప్పలపల్లిలో క్షయవ్యాధి నివారణ ఆరోగ్య శిబిరం నిర్వహణ



మే 15 (విజన్ ఆంధ్ర ) ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం “టీబీ ముక్త భారత్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మా చిట్టి లక్ష్మణ్, ఉపసర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ హఫీజ్ మాట్లాడుతూ క్షయవ్యాధి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ లక్షణాలు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు క్షయవ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, పోషకాహారం అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ మైపాల్ బేగ్, హెచ్ఎస్ లక్ష్మీ ప్రసాద్, ఎంఎల్ హెచ్పి ఉదయ్, సీహెచ్ రజిత, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సరళ, జ్యోతి, బీసీ సాధికారిక మండల అధ్యక్షుడు సుద్దాల దేవయ్య, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

-----------------

# హైదరాబాద్ స్థాయిలో కరీంనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు

- జిల్లా గ్రంథాలయం ద్వారా నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 15.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవం.హాజరైన నగర మేయర్, సుడా చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, అడిషనల్ కలెక్టర్‌లి హైదరాబాద్ స్థాయిలోనే కరీంనగర్ జిల్లాలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో విద్యారంగానికి అవసరమైన మౌలిక వసతులు, వనరులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ శిక్షణ కోసం యువత హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేలా జిల్లాలోనే ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుని గ్రంథాలయ సంస్థ ద్వారా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు జిల్లా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన కలెక్టర్, పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. యువతలో రీడింగ్ కల్చర్ మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్‌లి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో రూ.7 కోట్ల వ్యయంతో చేపట్టిన జిల్లా గ్రంథాలయానికి నూతన భవనం సిద్ధమైందని వెల్లడించారు. త్వరలోనే భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ అవసరం ఉన్నా తమను సంప్రదించవచ్చని సూచించారు. లిసుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు.లిగ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌లి మాట్లాడుతూ చదువుకు మనిషి గౌరవాన్ని, ఆర్థిక స్థితిగతులను మార్చగల శక్తి ఉందని అన్నారు. గ్రంథాలయం నాలెడ్జ్ హబ్‌లా పనిచేస్తోందని, విద్యార్థులు,నిరుద్యోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు.లిఅడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలి మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. తాను చదువుకునే రోజుల్లో నిత్యం పుస్తకాలు చదివేదాన్నని, వాటి ద్వారా ఎంతో జ్ఞానం పెరిగిందని చెప్పారు.పలువురు గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. జిల్లా కలెక్టర్, మేయర్, సుడా చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కలిసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల సౌకర్యార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ వారు అందించిన 8 కూలర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే మహేశ్వర్ స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు కలుగొద్దు..

మొదటిపేజీ తరువాయి

- కొనుగోలు చేసిన మక్కలను
- గోదాంకు వెంట వెంటనే తరలించాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, బ్యూరో, జమ్మికుంట , మే 15,విజన్ ఆంధ్ర :

జమ్మికుంట మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు మక్కల కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన మక్కల బస్తాలను వెంటవెంటనే గోదాంలకు తరలించి భద్రపరచాలని సూచించారు. శుక్రవారం జమ్మికుంట మార్కెట్ యార్డులోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. అనంతరం రోజుకు ఎన్ని క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేస్తున్నారు. గన్ని బ్యాగుల కొరత ఉందా, రవాణా ప్రక్రియ ఎలా జరుగుతోందనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల కష్టం పంట రూపంలో వస్తుందని, అందువల్ల కొనుగోళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. లోడ్ చేసిన బస్తాలను వెంటనే గోదాంలకు తరలించాలని, గోదాంలో నిల్వ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.మార్కెట్ యార్డు పక్కన ఉన్న గోదాంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాంలో స్టోర్ చేస్తున్న మక్కల బస్తాల నిర్వహణను పర్యవేక్షించి అధికారులకు తగిన సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియను సమన్వయం తో నిర్వహించాలని తెలిపారు.కొనుగోలు చేసిన ప్రతి బస్తాను సురక్షితంగా గోదాంలో భద్రపరచాలని, ఎప్పటికప్పుడు లిఫ్టింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న, హుజురాబాద్ ఆర్టీవో కే రమేష్ బాబు, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ మహమ్మద్ షహబుద్దీన్ తహసిల్దార్ వెంకటరెడ్డి తో పాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు



## శత సహస్ర మహా లింగాష్టక పారాయణంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్.

వేములవాడ మే 15 (విజన్ ఆంధ్ర )

వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శత సహస్ర మహా లింగాష్టక పారాయణం మరియు లక్ష మోదుక సహిత శ్రీ మహాగణపతి హోమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

-----------------

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి దుర్మరణం

కొడిమ్యాల, మే15(విజన్ ఆంధ్ర)



కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామ పరిధిలో ఎస్ ఎస్ ల్ బ్రిక్స్ లో ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి దుర్మరణం. జుగేశ్వర్ మాఝి o/శీ ఒకైల్, 35 సంవత్సరాలు, ఎస్టీ (ఆదివాసి), బంధన్‌పల్లి గ్రామం, బాలంగీర్ జిల్లా, ఒడిశా రాష్ట్రం, అను వ్యక్తి కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు చేయు ఫిర్యాదు ఏమనగా, ఛబిలా దర్నా o/శీ మకారు దర్నా, 17 సంవత్సరాలు, ఎస్టీ (ఆదివాసి), బరియాలి గ్రామం, బాలంగీర్ జిల్లా, ఒడిశా రాష్ట్రం, అను వ్యక్తి గత కొన్ని నెలల నుండి నమిలికొండ గ్రామంలోనీ ఎస్ఎస్ఎల్ బ్రిక్స్ లో, పని చేస్తున్నాడు. మృతుడు(ఛబిలా దర్నా) ఈరోజునా తేదీ 15-05-2026 ఉదయం సుమారు 09 గంటలకు, కొంత దూరంలో ఉన్న ఇటుకల తయారీ ప్రదేశమునకు ఫ్లై యాష్‌ను అన్‌లోడ్ చేయుట నిమిత్తం ఐచర్ ట్రాక్టర్ టీజీ--01--జుణ--5160 వాహనమును నడిపి తీసుకెళ్తుండగా, పొలాల మధ్యలో ఉండే మట్టి ఒడ్లపై అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో ట్రాక్టర్‌పై నుండి పడిపోవగా ట్రాక్టర్ అతని మీదుగా వెళ్లి కొంత దూరంలో బోల్తా పడినది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రి, కరీంనగర్‌కు తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించినారు. అదేవిధంగా ఎస్ఎస్ఎల్ బ్రిక్స్ యజమాని నరుకుల్ల శ్రీనివాస్ మైనర్ అయిన ఛబిలా దర్నాకు వాహనం నడిపేందుకు చట్టబద్ధ అర్హత లేదని తెలిసి కూడా ట్రాక్టర్ నడిపేందుకు అనుమతించి యాజమాన్యపరమైన నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు ఫిర్యాదులో తెలుపగా, కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతిస్తే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడిమ్యాల ఎస్సై సందీప్ గారు సూచించారు

---------------

## తండ్రిని గొడ్డలితో నరికి చంపిన కొడుకు

కరీంనగర్, మే 14 విజన్ ఆంధ్ర

కరీంనగర్ టూ టౌన్ పరిధిలో మద్యం మత్తులో మత్తులో తలెత్తిన గొడవ రక్తపాతానికి దారితీయగా.. కన్నతండ్రిని కుమారుడే గొడ్డలితో నరికి చంపిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు మరియు పోలీసుల కథనం ప్రకారంఆరెల్లి నరసయ్య మద్యం మత్తులో ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో ఇంట్లో ఆరెల్లి నరసయ్య మరియు అతని భార్య ఇద్దరి మధ్యలో గొడవ మొదలవ్వగా అప్పుడే భోజనానికి వచ్చిన కుమారుడు ఆరెల్లి మల్లేష్ కళ్ళముందే అమ్మను కొడుతుండటంతో కొడుకు మల్లేష్ 21 అడ్డువచ్చారు దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన మల్లేష్ గొడ్డలిని తీసుకుని తండ్రిపై విచక్షణారహితంగా దాడి చేశాడుమల్లేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు మల్లేష్ మెడికల్ ఏజెన్సీలో వర్క్ చేస్తాడుచిన్న కుమారుడు ఆరెల్లి రమేష్(బన్నీ) వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి,

-----------------

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి : బొంపెల్లి సురేందర్ రావు

మే 15 విజన్ ఆంధ్ర -- ముస్తాబాద్



కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ ఇంధన ధరల పెంపును మండల బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.డీజిల్, పెట్రోల్ లీటరుకు రూ.3 మేర ధరలు పెంచడం వల్ల సామాన్యులు, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత కష్టాలను తెచ్చిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ గతంలో విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని దేశానికి తీసుకొస్తామని హామీ ఇచ్చారని, పదేళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ ఆ హామీల అమలుపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ధరల భారాన్ని మోపడం సరైంది కాదని విమర్శించారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ప్రజలు గమనిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ విధానాలపై బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. వెంటనే పెంచిన ఇంధన ధరలను వెనక్కి తీసుకుని ప్రజలకు ఊరటనివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

----------------

## చిప్పలపల్లి 132 కేవీ సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఎస్ఈ వేణుమాధవ్



మే 15 విజన్ ఆంధ్ర,ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి 132 కేవీ సబ్‌స్టేషన్‌ను విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) వేణుమాధవ్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లో అమలవుతున్న విద్యుత్ సరఫరా విధానం, నిర్వహణ పనులు, భద్రతా చర్యలు, పరికరాల పనితీరు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని ఎస్ఈ సూచించారు.ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల నిర్వహణ, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు, సాంకేతిక సమస్యల పరిష్కారంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు.అనంతరం సెక్షన్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆన్‌లైన్ విద్యుత్ కనెక్షన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, బీపీఎల్ వినియోగదారులకు 500 వాట్స్ లోపు విద్యుత్ వినియోగం కలిగిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అధిక లోడ్ వినియోగం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా పరిశీలించాలని, ట్రాన్స్‌ఫార్మర్లపై ఒత్తిడి పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అలాగే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ అంజయ్య, ఏడీలు శ్రీనివాస్, రఘునందన్, ఏఈ విష్ణు తేజ, లైన్ ఇన్స్పెక్టర్లు,లైన్మెన్లు, తదితరులు పాల్గొన్నారు.

----------------

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మాట్ల సోమయ్య

మల్లాపూర్, మే 15 (విజన్ ఆంధ్ర ) :



మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మాట్ల సోమయ్య శుక్రవారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పార్టీ అధ్యక్షుడుగా నియమించినందుకు గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం తన ఎన్నికకు సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కమార్, జిల్లా అధ్యక్షుడు నందయ్యకు, నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, పీసీసీ నాయకులు కృష్ణారావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పుస్తక ప్రదర్శన.



మల్లాపూర్, మే 15 (విజన్ ఆంధ్ర ) :

మండల కేంద్రం లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు కార్యక్రమం గ్రంథాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ పుస్తక ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్యం, మంచినీటి వసతిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పిల్లల భద్రత, ఆరోగ్య రక్షణకు సంబంధించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సోమరెడ్డి, గ్రంథాలయధికారి భీమ్ రాజ్,వార్డు సభ్యులు కాషవత్తుల గంగా రెడ్డి,మహమ్మద్ షబ్బీర్, ఎనుగంటి నరేష్,అరికుప్పల రాజం,శనిగారపు నరేశ్,ముంజం భూమేశ్వర్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

------------------

## 355 పడకల ఆస్పత్రి పరిశీలన నాణ్యత ప్రమాణాలపై కలెక్టర్ దృష్టి

**మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సూచనలు**

**ప్రజలకు మెరుగైన వైద్యం, అదనపు నిధుల సమన్వయం**



రామగుండం, మే 15 (విజన్ ఆంధ్ర) :

రామగుండం మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న 355 పడకల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రారంభంలో రూ.160.3 కోట్లతో నిధులు మంజూరైనప్పటికీ, ప్రస్తుతం పనులు పూర్తి చేయడానికి రూ.205 కోట్ల వ్యయం అవసరమవుతోందని కలెక్టర్ తెలిపారు. అదనపు నిధుల కోసం సవరించిన అంచనాలను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా సమన్వయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, వైద్య అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

------------------

విజన్ ఆంధ్ర
ESTD : 1999
తెలుగు దినపత్రిక
శనివారం, 16. 05. 2026

## రాయికల్‌లో పెన్షన్ లైవ్‌నెస్ వెరిఫికేషన్

రాయికల్, మే 15 (విజన్ ఆంధ్ర):
తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలోని పెన్షన్ లబ్ధిదారులకు మే 16 నుండి ఆగస్టు 10 వరకు లైవ్‌నెస్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. వార్డు అధికారులు ఇంటింటికి వెళ్లి ఫేస్ రికగ్నిషన్ , బయోమెట్రిక్ ద్వారా ధృవీకరణ చేపట్టనున్నారు. మరణించిన వారి పేర్లపై పెన్షన్లు నిలిపివేసి, కొత్త అర్హులకు అవకాశం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

-------------------

## గ్రంథాలయాలు జ్ఞానానికి హృదయం లాంటివి :

**ఎంఈఓ రాఘవులు**



రాయికల్, మే 15 (విజన్ ఆంధ్ర): (
గంథాలయాలు జ్ఞానానికి హృదయం లాంటివని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ రాఘవులు మాట్లాడుతూ గ్రంథాలయం అనేది పుస్తకాలు, పత్రికలు వంటి జ్ఞాన వనరుల సమాహారమని, చదువుకోవడానికి, పరిశోధనలు చేయడానికి, పఠన అలవాట్లను పెంపొందించుకోవడానికి ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తుందని తెలిపారు.జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లోని నిశ్శబ్ద వాతావరణం విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుతుందని, విరామ సమయాన్ని గ్రంథాలయ వినియోగానికి కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ కుడుకల రవీందర్, సీసీఓ వెంకటేశ్వర్ రావు, గ్రంథాలయ సిబ్బంది పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

-----------------

## ఆన్లైన్ లో ఫేస్ రికగ్నేషన్ సర్వీస్

కొడిమ్యాల, మే15(విజన్ ఆంధ్ర)
కమిషనర్ పంచాయతీ రాజ్ గారి ఆదేశాల మేరకు తేదీ: 15-05-2026 నుండి 15-06-2026 వరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామ పంచాయతీ నందు పెన్షన్ దారులకు (ఖీ=ా) ఫేస్ రికగ్నేషన్ సర్వీస్ ఆన్లైన్ లో ధృవీకరణ చేయబడును.ఈ ఖీ=ా ధృవీకరణ పంచాయతీ కార్యదర్శి ద్వారా ఆన్లైన్ చేయబడును. వృద్ధులు , వికలాంగులు , మంచానికే పరిమితమైన వారి పట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించి వారి వద్దకే వెళ్లి ఖీ=ా నమోదు చేస్తారు.ఈ యొక్క ఖీ=ా పెన్షన్ దారులు బ్రతికి ఉన్నారా లేరా అని ప్రతి మూడు నెలలకు ఒక సారి ఆన్లైన్ నందు ధృవీకరణ చేయబడును.ఇట్టి ఖీ=ా ధృవీకరణ ఆన్లైన్ ద్వారా నమోదు చేయుటకు సర్పంచ్ గార్లు గ్రామ పంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి గార్లకు ప్రతి ఒక పెన్షన్ దారుల వివరములు ఆన్లైన్ చేయుటకు సహకరించగలరని కోరినైనది

-------------------

## రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా అబ్దుల్ నయీమ్ ఏకగ్రీవ ఎన్నిక



రాయికల్, మే 15 (విజన్ ఆంధ్ర):
రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్ష పదవికి సంబంధించిన నామినేషన్ ప్రక్రియ ఈరోజు నిర్వహించబడింది. ఈ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. అనంతరం ఎలక్షన్ కమిషనర్ ఆధ్వర్యంలో ముగ్గురు అభ్యర్థులను సమావేశానికి పిలిపించి పరస్పర చర్చలు జరిపారు.చర్చల అనంతరం ఏకగ్రీవ నిర్ణయంతో అబ్దుల్ నయీమ్‌ను రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మదీనా మసీద్‌కు చెందిన అబ్దుల్ నయీమ్ (మ్యాంగో) ఎన్నిక కావడంతో ముస్లిం సంఘ సభ్యులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేశారు



## సముద్ర లింగాపూర్ శివారులో రోడ్డు ప్రమాదం

**బస్సు - కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు**

గంభీరావుపేట, మే 15 (విజన్ ఆంధ్ర):
గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. ప్రతిమ విజ్ఞాన విద్యా సంస్థకు చెందిన బస్సు, కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. స్థానికులు వెంటనే అప్రమత్తమై క్షతగాత్రులను బయటకు తీసి చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.ఇటీవల జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగంపై నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీస్తోందని పేర్కొంటున్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, వాటి అమలులో ప్రజలు మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

----------------

## సర్వాపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.



మల్యాల, మే 15 (విజన్ ఆంధ్ర):
మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామ సమీపంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో ధాన్యం తూకం వేస్తున్న తీరును పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన అక్కడి నుండే జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో ఫోన్‌లో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న పలు అక్రమాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి క్వింటాలుకు 10 కిలోల వరకు కోత విధిస్తున్నారని, ఒక బస్తాకు 42 కిలోల 200 గ్రాముల చొప్పున తూకం వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కేంద్రంలో తగినంత మంది హమాలీలు లేకపోవడం, లారీల కొరత కారణంగా ధాన్యం సేకరణ ఆలస్యమవుతోందని తెలిపారు. బస్తాకు ఒక రూపాయి చొప్పున లారీ డ్రైవర్లు రైతుల నుంచి వసూలు చేస్తున్నారని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?రైతులు పండించిన పంటను అమ్ముకోవడంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తక్షణమే కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మచ్చుపేట గ్రామంలో కళాబృందం కార్యక్రమం నిర్వహణ

**డ్రగ్స్,గంజాయి,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన**



ముత్తారం,మే 15(విజన్ ఆంధ్ర)
ముత్తారం పోలీస్ పరిధిలోని మచ్చుపేట గ్రామంలో ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంథని సీఐ రాజు హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు.కళాబృందం సభ్యులు పాటలు,చిన్న చిన్న నాటికల ద్వారా యువత,ప్రజలు డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.వాటి వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజంపై కలిగే దుష్ప్రభావాలను వివరించారు.అలాగే మహిళల భద్రత కోసం పనిచేస్తున్న షీ టీమ్ సేవల గురించి ప్రజలకు తెలియజేశారు. మహిళలు,బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే షీ టీమ్ సహాయం పొందాలని సూచించారు.సైబర్ నేరాలు,సైబర్ మోసాలు,ఆన్‌లైన్ మోసాల గురించి కూడా అవగాహన కల్పించి, అనుమానాస్పద లింకులు,ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఇతరులకు ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని,హెల్మెట్ ధరించడం,సీటు బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు

-------------------

## పోక్సో కేసు నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి

**సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన**



రాజన్న సిరిసిల్ల, మే 15 (విజన్ ఆంధ్ర):
మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ, భగీరథ్‌పై పోక్సో కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.కేసును ప్రభావితం చేసే విధంగా బెదిరింపులు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు. మహిళల భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. నిందితుడిపై తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జవ్వాజి విమల, కోడం రమణ, ఎర్రవెల్లి నాగరాజు, సూరం పద్మ, గురజాల శ్రీధర్, అన్నదాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

------------------



## చివరి గింజ వరకూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

- రవాణా,హమాలీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- గన్నీ సంచులు తీసుకువచ్చిన రైతులకు ఒక్కో సంచికి రూ.21 చెల్లింపు
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి మే-15(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లాలో రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరి, మొక్కజొన్నను కూడా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాతో కలిసి పెద్దకల్వల, పెద్దబొంకూరు ప్రాంతాల రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ యాసంగిలో జిల్లాలో 4 నుంచి 4.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని, ఇప్పటివరకు 1.6 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి రైతులకు రూ.280 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోజుకు 13 వేల మెట్రిక్ టన్నుల వరకూ కొనుగోళ్లు జరుగుతున్నాయని, మే 20 నాటికి 80 శాతం కొనుగోళ్లు పూర్తవుతాయని చెప్పారు.వర్షాలకు తడిసిన 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేశామని, జిల్లాలో 62 లక్షల గన్నీ సంచులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం 8 కేంద్రాలు ప్రారంభించామని, రైతులు గన్నీ సంచులు తీసుకువస్తే ఒక్కో సంచికి రూ.21 చెల్లిస్తామని పేర్కొన్నారు.హమాలీల కూలీని రూ.6 నుంచి రూ.8.50కు పెంచామని, జిల్లాలో ఎక్కడా కటింగ్‌లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసి బక్రీద్ సందర్భంగా అక్రమ ఆవుల రవాణాపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏసిపి జి. కృష్ణ, డీటీ సిఎస్ మహేష్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

--------------------

## మల్యాలలో ఘనంగా రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

మల్యాల, మే 15 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):




మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజున వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా విచ్చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తమ సాగు పద్ధతులను మార్చుకోవాలని వారు సూచించారు. ప్రధానంగా ఆధునిక సాగు పద్ధతులు, చీడపీడల నివారణ మార్గాల గురించి రైతులకు కూలంకషంగా వివరించారు.?రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా భూసారాన్ని ఎలా కాపాడుకోవచ్చో అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన మెళకువలను వివరించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ రూపురేఖలు మారుస్తాం

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- పట్టణ ప్రగతిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి..



వేములవాడ మే 15 (విజన్ ఆంధ్ర )

వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధి ఎల్లమ్మ దేవస్థానం ప్రాంతంలో గల స్వజల బావి ప్రక్కన వైకుంఠ ధామానికి 80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వైకుంఠ ధామం (స్మశాన వాటిక) కాంపౌండ్ వాల్ నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్థానిక కౌన్సిలర్ మరియు అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల లభ్యతను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతిలో ప్రజలు, మున్సిపల్ యంత్రాంగం భాగస్వాములు కావాలని, అభివృద్ధి పనులకు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.స్థల పరిశీలన అనంతరం పుల్కం రాజు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా మాట్లాడారు. వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రస్తుత పాలకమండలి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం వంటి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు తోటరాజు, కొండ రాజశేఖర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

--------------------

--------------------

## గర్భిణీకి రక్తదానం చేసి ప్రాణం నిలిపిన మల్యాల యువకుడు




మల్యాల, మే 15 (విజన్ ఆంధ్ర):

మల్యాల మండలానికి చెందిన షేక్ ఫాజియా బేగం అనే గర్భిణీ కాన్పు కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు అత్యవసరంగా 'ఓ పాజిటివ్' రక్తం అవసరమని వైద్యులు తెలపడంతో, విషయం తెలుసుకున్న మల్యాలకు చెందిన షేక్ శంశుద్దిన్ అనే యువకుడు వెంటనే జగిత్యాల వెళ్లి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న శంశుద్దిన్‌ను మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ప్రత్యేకంగా అభినందించారు. ఆపదలో ఉన్నవారిని కాపాడడానికి ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని ఆయన కోరారు

--------------------

## ప్రగతి భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ఉద్యమకారుల జేఏసీ.!

**రాష్ట్రంలో కొనసాగుతున్న ముందస్తు అరెస్టులు.!**

**టీ.యూ.ఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర్ చింతల అరెస్టు..**




జగిత్యాల ఆర్ మే 15 విజన్ ఆంధ్ర

తెలంగాణ రాష్ట్రం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన ప్రారంభించి రెండు న్నర సంవత్సరాలు గడు స్తున్నా ప్రభుత్వం మాత్రం తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి నట్లే తెలంగాణ ఉద్యమకారులను కూడా మాయమాటలతో మోసం చేయడానికి ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ చింతల ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అందులో తెలంగాణ ఉద్యమకారులకు కూడా సముచిత న్యాయం చేస్తామని హామీలు గుప్పించి గద్దెనెక్కిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఉద్యమకారుల సమస్యలపై కార్యాచరణ ప్రారంభించడం శోచనీయమని ఆయన అన్నారు. ఏ ఉద్యమకారులనైతే పావులుగా వాడుకొని గద్దెనెక్కిన ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహారిస్తే రేపు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని దానికోసం నిన్న మిమ్మల్ని గద్దెనెక్కించిన తెలంగాణ ఉద్యమకారులే రేపు గద్దె దించేందుకు కార్యోన్ముఖులౌతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



--------------------

## స్నిఫర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు

- గోదావరిఖని బస్టాండ్‌లో పోలీస్ దాడులు
- మత్తు పదార్థాలపై కఠిన చర్యలు
- సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యం
- 1టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

రామగుండం మే 15 (విజన్ ఆంధ్ర) :

గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ శుక్రవారం బస్టాండ్, బస్సులు, కార్గో పార్సిల్ కేంద్రాలు, దుకాణాలు, పాన్ షాపుల్లో నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, నార్కోటిక్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ సమన్వయంతో జరిగిన ఈ తనిఖీల్లో ప్రయాణికుల బ్యాగులు, అనుమానాస్పద వ్యక్తులను పరిశీలించారు. బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి వద్ద స్నిఫర్ డాగ్ వాసన చూసి బ్యాగ్ తనిఖీ చేయగా పొగాకు ప్యాకెట్ లభించింది. గంజాయి, మత్తు పదార్థాలు, చిన్నపిల్లలకు మత్తు కలిపిన చాక్లెట్లు, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సులు, రైళ్లు, ప్రైవేట్ వాహనాల ద్వారా మత్తు పదార్థాలు తరలిస్తున్నారని గుర్తించి, అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ 1908, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, వన్‌టౌన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నార్కోటిక్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శనివారం, 16. 05. 2026

# గోల్డ్ గుబులు... సిల్వర్ సెగలు..






## పెళ్లిళ్లపై గోల్డ్ ఎఫెక్ట్..

- ఆభరణాలే ఇప్పుడు ఆందోళన..!
- తులం ధరతో కుటుంబాల్లో కలవరము..!
- ఈఎమ్ఐల వైపు ప్రజల మొగ్గు...
- బంగారం భారం... వెండి వెర్రిపై "విజన్ ఆంధ్ర" ప్రత్యేక కథనం

రామగుండం, మే 15 (విజన్ ఆంధ్ర) :

పెళ్లిళ్ల సీజన్ మొదలైతే బంగారం షాపులు కళకళలాడటం సహజం. కానీ ఈసారి పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. రోజురోజుకు పెరుగుతున్న బంగారం, వెండి ధరలు సామాన్యుడు, మధ్యతరగతి కుటుంబాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. "పెళ్లి అంటేనే ఈ రోజుల్లో ఆభరణాలు తప్పనిసరి... కానీ ఇప్పుడు ఆభరణాలు కొనాలంటే అప్పుల పాలవ్వాల్సిందే" అనే పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు కూతురు పెళ్లికి కొద్దికొద్దిగా బంగారం కూడబెట్టే కుటుంబాలు ఇప్పుడు ధరలు చూసి షాక్ అవుతున్నాయి. తులం (10 గ్రాములు) బంగారం 1 లక్ష 62 వేలు దిశగా దూసుకెళ్తుండగా, వెండి కూడా సామాన్యుడి అందుబాటుకు దూరమవుతోంది. పెళ్లిళ్లలో మెరిసే నగలు లేకపోతే వేడుకలో అందం తగ్గిపోతుందనే భావన ప్రజల్లో ఉండటంతో, ఎంత కష్టమైనా కొనాల్సిందేనని కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి తల్లిదండ్రుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. పెళ్లి ఖర్చులు, ఫంక్షన్ హాళ్లు, క్యాటరింగ్, గిఫ్టులు, దుస్తుల ఖర్చులతోనే ఇబ్బందులు పడుతుండగా... ఇప్పుడు బంగారం ధరలు అదనపు భారంగా మారాయి. కొందరు పాత బంగారాన్ని మార్చుకుంటుండగా, మరికొందరు తక్కువ గ్రాములతో సరిపెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. జ్యువెలరీ వ్యాపారులు మాత్రం "ధరలు పెరిగినా కొనుగోళ్లు పూర్తిగా తగ్గలేదు. పెళ్లిళ్లు ఉండటంతో ప్రజలు అవసరానికైనా కొనుగోలు చేస్తున్నారు" అంటున్నారు. అయితే పెద్ద మొత్తంలో కొనేవారు తగ్గిపోయారని చెబుతున్నారు. ఈఎంఐలు, గోల్డ్ స్కీమ్స్ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని పేర్కొంటున్నారు. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, డాలర్ మారకం విలువ, ప్రపంచ ఆర్థిక అనిశ్చితి పరిస్థితుల కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. పెట్టుబడిగా బంగారంపై ఆసక్తి పెరగడం కూడా మరో కారణమని చెబుతున్నారు. ఏదేమైనా... "పెళ్లి అంటే బంగారం" అనే సంప్రదాయం ఉన్న భారతీయ కుటుంబాలకు ప్రస్తుత ధరలు పెద్ద పరీక్షగా మారాయి. ఆభరణాలు లేకపోతే పెళ్లిలో వెలుగు తగ్గిపోతుందనే భావన ఒకవైపు... కొనాలంటే కొంప కొల్లేరు అవుతుందనే భయం మరోవైపు... ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది.

------------------

## టీపీసీసీ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ గా ఆరెపల్లి రాజేందర్ నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి**



మానకొండూరు విజన్ ఆంధ్ర

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం కో-ఆర్డినేటర్ గా మానకొండూర్ వాసి ఆరెపల్లి రాజేందర్ నియామకమయ్యారు. ఈ మేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్న నేపథ్యంలో పార్టీ కమిటీల ఏర్పాటు, దరఖాస్తుల స్వీకరణ, పార్టీ బలోపేతం వంటి తదితర పనుల పర్యవేక్షణ కోసం రాష్ట్ర కో-ఆర్డినేటర్ ను నియమించినట్టు డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మానకొండూర్ గ్రామానికి చెందిన ఆరెపల్లి రాజేందర్ భారత ప్రభుత్వరంగ సంస్థ రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లో పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. ఎన్టీపీసీలో డెప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయి కలిగిన హోదాలో పని చేసి రిటైర్డ్ మెంట్ కు నాలుగేళ్ల ముందుగానే 2018 లో స్వచ్చంధ పదవీ విరమణ చేశారు. రాజేందర్ విద్యావేత్త. దళిత ఉద్యమం, తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూ దళితుల ఐక్యత, సామాజిక న్యాయం కోసం రాజేందర్ పాటుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియామకంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆరెపల్లి రాజేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాటుపడతానని, తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోనని రాజేందర్ స్పష్టం చేశారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా' నక్క సతీష్ మాదిగ ' నియామకం

**మందకృష్ణ మాదిగ ఆశయ సాధన లక్ష్యం**



జగిత్యాల ఆర్ సి మే 15 (విజన్ ఆంధ్ర )

జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జిగా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన నక్క సతీష్ మాదిగ నియమితులయ్యారు. శుక్రవారం జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారం జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నక్క సతీష్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ఉద్యమ గళాన్ని వినిపించడంలో సతీష్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియామకంపై నక్క సతీష్ స్పందిస్తూ.. "ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా నాయకత్వానికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.




## కవ్వంపల్లిని కలిసిన కొత్త అధ్యక్షులు

మానకొండూరు విజన్ ఆంధ్ర

నూతనంగా నియామకమైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి నియామకాలపై కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సునీల్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డితోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఇటీవల తాళ్లపల్లి సంపత్ గౌడ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, ఎం.ఓదెలు గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం,వి.శ్రీనివాస్ గౌడ్,కోండ్ర సురేష్, బైర సంతోష్, శానగొండ శ్రావణ్ కుమార్,మధుసూదన్ రెడ్డి,డాక్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

------------------